



# కరపత్రం

SINCE 2014

బుధవారం డిసెంబర్ 4 2024 | సంపుటి :0 | సంచిక : 56 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# న్యూయార్క్, టోక్యో తరహాలో హైదరాబాద్ అభివృద్ధి: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.**

## హైదరాబాద్‌లో రూ.150 కోట్లతో సుందరీకరణ పనులు.. సీఎం శంకుస్థాపన



మిగతాది 2లో

హైదరాబాద్: హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూయార్క్, టోక్యో తరహాలో ప్రపంచంతో పోటీ పడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతున్నామన్నారు. నగరంలో మౌలిక వసతుల కల్పనకు రూ.7వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో సీఎం మాట్లాడారు.

**మూసీ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం: భట్టి విక్రమార్క**

తెలంగాణకు హైదరాబాద్ తలమానికం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నగరంలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. "హైదరాబాద్ అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదు. గతంలో కాంగ్రెస్ చేసిన ప్రగతిని.. భారాస చేసినట్లు చూపించింది. ప్రజల జీవనానికి అనుగుణంగా గతంలో కాంగ్రెస్ అనేక సౌకర్యాలు కల్పించింది. అభివృద్ధి చెందిన



దేశాలు నదులను పరిశుభ్రంగా ఉంచుతున్నాయి. నదుల చుట్టూ పర్యాటకం అభివృద్ధి చేసి ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నాయి. హైదరాబాద్ అభివృద్ధి కోసం మూసీ పునరుజ్జీవనం చేయాలనుకున్నాం. మూసీ పునరుజ్జీవనం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తామని సోషల్ మీడియా ద్వారా కుట్రలు చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రజలు అభివృద్ధి చెందకూడదని భారాస, భాజపా కుట్ర చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టు కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడం. హైదరాబాద్‌లో 400 మురికి వాడలున్నాయి" అని భట్టి విక్రమార్క తెలిపారు.


## సుప్రీం కోర్టు, న్యాయమూర్తులకు ధన్యవాదాలు: ప్రధాని మోదీ

» రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు.

» చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.


» స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు.

» ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు.



మిగతాది 2లో

## హయత్‌నగర్‌లో వ్యాపారవేత్త హత్య



హైదరాబాద్ : హయత్‌నగర్ పరిధిలోని భాగ్యలత కాలనీలో వ్యాపారవేత్త హత్యకు గురయ్యాడు. కాశీరావు(37) అనే వ్యక్తిని అతడి కార్యాలయంలోనే గొంతుకోసి దుండగులు చంపేశారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థిరాస్తి లావాదేవీలే హత్యకు కారణమా..? ఇతర కారణాలేమైనా ఉన్నాయా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన శ్రీకాంతాచారి ప్రాణత్యాగం: కేటీఆర్



హైదరాబాద్: శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు.

'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటీకి మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## పోరాట యోధుడు శ్రీకాంతా చారి..

### తెలంగాణ అమరునికి నివాళులర్పించిన హరీశ్ రావు

హైదరాబాద్: 2009, నవంబర్ 29న ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. కరీంనగర్ నుంచి సిద్దిపేట దీక్ష స్థలికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. దీంతో తెలంగాణ అంతటా ఆందోళనలు, ఉద్యమాలు, నినాదాలతో రాష్ట్రం అట్టుడికిపోయింది. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం అణచివేతలు ప్రారంభించింది. ఉద్యమకారులపై లాఠీ దెబ్బలు, అరెస్టులు చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతా చారి.. కేసీఆర్ అరెస్టు నిరసనగా హైదరాబాద్ ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నారు. అగ్నికి ఆహుతి అవుతూనే జై తెలంగాణ అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినాదాలు చేశారు. 80 శాతానికిపైగా కాలిపోయిన ఆయనను పోలీసులు, ఉద్యమకారులు సమీపంలోని దవాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం యశోదకు తీసుకెళ్లారు. రెండు రోజుల తర్వాత ఉస్మానియా దవాఖాను తరలించారు. అక్కడి నుంచి అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 3న శ్రీకాంతా చారి అమరుడయ్యారు.



- **తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు.**
- **అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు.**
- **కేసీఆర్ అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు.**

## తెలంగాణలో భవన, లేఅవుట్ల అనుమతులకు కొత్త ఆన్‌లైన్ విధానం



హైదరాబాద్: భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన ఈ విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు.

"పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారు" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## నువ్వు లక్ష కేసులు పెట్టించినా సరే.. ప్రజా కోర్టులో నీకు శిక్ష పడేంత వరకు ఆగను..

### సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు.

మిగతాది 2లో

# సంపాదకీయం

## ఆలయం.. ఆదరణ.. అక్కసుల చరితం!

సర్వమత సమాదరణలో మనకు సాటిరాగల దేశం లేదని గర్వంగా చెప్పుకుంటాం. శతాబ్దాల మతాల సహజీవనానికి అదే కారణమనీ నమ్ముతాం. అది నూటికి నూరుపాళ్లూ నిజమా? ఒట్టి ఆదర్శ ప్రచారమా? చరిత్ర పరిశీలనకు అది నిలబడేదేనా? మన పాలకులు అంతటి విశాల హృదయులా? రాజ్యాన్ని వీరభోజ్యంగా భావించిన నేలలో అంతటి ఔన్నత్యాన్ని ప్రదర్శించారా? అన్నీ గంభీర ప్రశ్నలే! అందరినీ సంతృప్తిపరచే జవాబులే తేలికగా లభించవు! రాజ్య విస్తరణకు రక్తాలు చిందించటంలో మన పాలకులు ఎవరికీ తీసిపోలేదు. కానీ సర్వమత సమాదరణలో మాత్రం మన పాలకులు కొంతమేరకు సఫలం అయ్యారు. పూర్తిగా విఫలం మాత్రం కాలేదు! అందుకే మన చరిత్రను జాగ్రత్తగా మదింపు వేసుకుంటే సమాదరణలో మన సఫలతను ఆత్మస్తుతిగా భావించలేం! దీన్నుంచి ప్రేరణ పొంది మరిన్ని మంచి అడుగులు వేయటానికి మాత్రం ప్రస్తుతం తడబడుతున్నాం. విద్వేషాన్ని ఎగదోసే భావాలతో మందిర్%-%మసీద్‌ల చుట్టూ వివాదాలను రగల్చటానికే నాయకులు వ్యూహాలకు పదును పెడుతున్నారు. మసీదులపై కేసుల మీద కేసులు అందుకే పడుతున్నాయి. వారణాసి, మథుర, భోజ్‌శాల వివాదాలకు ఇప్పుడు సంభల్ మసీదు గొడవ తోడైంది. ఆరోపణల సారం మాత్రం మారటం లేదు. గుడులను కూల్చి మసీదులు కట్టారనే ఆరోపణలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అయోధ్య తీర్పుతో భవిష్యత్తులో మందిర్%-%మసీద్ వివాదాలు తలెత్తవనే నమ్మకం క్రమేపీ నీరుకారి పోతోంది. ప్రార్థనా స్థలాలు, కట్టడాల స్వభావాన్ని మార్చకూడదని నిర్దేశించే 1991 నాటి చట్టాన్ని సుప్రీంకోర్టు గట్టిగానే సమర్థించింది. దాన్నిప్పుడు పట్టించుకునే పరిస్థితి కనపడటం లేదు. గుడుల కూల్చివేతలను తేల్చటానికీ, అవసరమైన పక్షంలో ప్రార్థనలు అనుమతించటానికీ సుప్రీం తీర్పు తమకు అడ్డుకాబోదన్న రీతిలోనే కింది కోర్టులు వ్యవహరిస్తున్నాయి. దీన్ని కట్టడి చేయాలని అభ్యర్థనలు వెల్లువెత్తుతున్నా సుప్రీంకోర్టు నుంచి అలాంటి ఆదేశాలు ఇప్పట్లో వచ్చే అవకాశమే కనపడటం లేదు.

ఇస్లాం పాలకులందరినీ ఆలయ విధ్వంసకులుగా ప్రచారం చేయటం ఇటీవల మామూలై పోయింది. చరిత్ర పేరుతో పుంఖానుపుంఖంగా అటువంటి రచనలు వచ్చి పడుతున్నాయి. అన్ని వైపుల నుంచి చుట్టుముట్టుతున్న ఆ తరహా ప్రచారంతో ఇబ్బందులెన్నో వస్తున్నాయి. పాలకుల మతం ఆధారంగా చరిత్రలో మంచిచెడులను నిర్ణయించటంతో ద్వేషభావనలకు పునాదులు పడ్డాయి. దేశంలో చీకటియుగం ముస్లిం పాలకులతో మొదలైందని చెప్పటానికి చరిత్రనే తారుమారు చేస్తున్నారు. బ్రిటిష్ పాలకులతో మొదలైన చరిత్ర వక్రీకరణ ఇటీవల ఇంకా ముదిరిపోతోంది.

మన చరిత్రలో ఆలయాల విధ్వంసాలు జరిగాయి. కాదనలేం. మసీదులు దాడులకు గురయ్యాయి. వాటినీ తృణీకరించలేం. అధికారం కోసం సాగిన యుద్ధాల్లో ప్రార్థనా మందిరాలు సమిధలయ్యాయి. వాటినీ విస్మరించలేం. ప్రత్యర్థిని దెబ్బతీయటానికి అతని కోటలనే కాదు అతను పరమ పవిత్రంగా పూజించే దేవాలయాలనూ మందిరాలనూ లక్ష్యంగా చేసుకున్నారు. అవి జరగలేదనీ చెప్పలేం. కానీ మొత్తం చరిత్రంతా అదేననీ, ముస్లిం రాజుల పాలనంతా పరమత ద్వేషంతోనే నిండిపోయి ఆలయాల విధ్వంసంతో గడచి పోయిందని చెప్పటంతోనే సమస్య వస్తుంది. ముస్లిం రాజుల పాలన మొదలయ్యే నాటికే కుల సామాజిక వ్యవస్థ బాగా వేళ్లూనుకుంది.

దీన్ని తొలగించటానికో, సంస్కరించటానికో ముస్లిం పాలకులు ప్రయత్నించలేదు. సైనిక సామర్థ్యంతో పాలనా యంత్రాంగంలో పైస్థాయిలో కుదురుకున్నా శిస్తు, పన్ను వసూళ్లకు కుల పెద్దలపైనే ఆధారపడ్డారు. చాలా చోట్ల రెవెన్యూ యంత్రాంగాన్ని యథాతథంగా కొనసాగించారు. సైన్యంలో గతంలోలాగే చేరికలను ప్రోత్సహించారు. కొందరికి ఉన్నత పదవులూ కట్టబెట్టారు. ఇక మెడమీద కత్తిపెట్టి మతమార్పిడులు చేశారనటానికి కూడా చారిత్రక ఆధారాల్లేవు. వందలేళ్లు అధికారం చలాయించిన ఢిల్లీ చుట్టుపక్కల గంగామైదాన ప్రాంతాల్లో అత్యధిక ప్రజలు ముస్లింలుగా మారలేదు. వందల సంవత్సరాలు ముస్లిం పాలనలో ఉన్నా హైదరాబాద్‌లోనూ మెజారిటీ ప్రజలు హిందువులుగానే ఉన్నారు. బలవంతంగా మతమార్పిడులు చేసి ఉంటే ముస్లిం పాలనకు కేంద్రాలైన నగరాల్లోనే గట్టిగా ఆ పనిని చేసి ఉండేవారు. బలగాలన్నీ అక్కడే ఉంటాయి. బలవంతాలూ అక్కడే సులువు! ఇక దేశానికి రెండు కొనల్లో ఉండే పశ్చిమ పంజాబులోనూ, తూర్పు బెంగాల్‌లోనూ పెద్దఎత్తున ప్రజలు ముస్లింలుగా మారటానికి అనేక కారణాలున్నాయి. అక్కడా బలప్రయోగం లేదు. సూఫీ గురువుల బోధనలే ప్రధానపాత్రను పోషించాయి.

# శిందే కలత చెందినా.. భాజపా నిర్ణయం మారదు: ఆర్‌వలే

మరోసారి సీఎం పదవిని ఇచ్చేందుకు భాజపా అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపోవడంపై శిందే కలత చెందిన మాట వాస్తవమేనని కేంద్ర మంత్రి ఆర్‌వలే అన్నారు. అయినప్పటికీ, భాజపా తన నిర్ణయాన్ని మార్చుకునే పరిస్థితులు కనిపించట్లేదన్నారు.

దిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెల్లడై రోజులు గడుస్తున్నా.. సీఎం ఎవరన్నదానిపై ఉత్కంఠ వీడటం లేదు. గురువారం ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రుల ప్రమాణస్వీకారానికి చకచకా ఏర్పాటు జరుగుతున్నా.. సీఎం పదవి ఎవరు చేపడతారన్న దానిపై చర్చ కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధినేత, కేంద్ర మంత్రి రామ్‌దాస్ ఆర్‌వలే కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యాయం సీఎం పీఠాన్ని భాజపా తన వద్దే ఉంచుకుంటుందని, ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న శిందేకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే అవకాశముందని చెప్పారు. ఒక వేళ ఆయనకు ఇష్టం లేకపోతే.. మహాయుతి కూటమిలో కీలక పదవిగానీ, లేదా కేంద్రమంత్రి వర్గంలోకి ఆయన్ని తీసుకునేందుకుగానీ భాజపా మొగ్గు చూపవచ్చన్నారు.

గతంలో చోటు చేసుకున్న పరిణామాలను ఈ సందర్భంగా ఆర్‌వలే ప్రస్తావించారు. " గత పర్యాయం శివసేన పార్టీ రెండుగా విడిపోయిన తర్వాత ఉద్ధవ్ సారథ్యంలోని ఎంవీఏ ప్రభుత్వం కూలిపోయింది. అనంతరం భాజపాకి ఎక్కువ ఎమ్మెల్యేల బలం ఉన్నప్పటికీ.. సీఎం పీఠాన్ని శివసేన చీలక నేత శిందేకు అప్పగించారు. దాదాపు రెండున్నరేళ్లపాటు ఆయన సీఎంగా కొనసాగారు. భాజపా అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించి ఫడణవీస్ డిప్యూటీగా కొనసాగారు. కానీ, ఈసారి సీఎం పదవిని వదులుకునేందుకు భాజపా సుముఖంగా లేదు. ఎందుకంటే గతంలో కంటే ఎక్కువ స్థానాలను సొంతం చేసుకుంది. అంతేకాకుండా రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు ఇదే సరైన సమయమని భావిస్తోంది" అని అన్నారు.

శిందే కలత చెందినా..!



మరోసారి సీఎం పదవిని ఇచ్చేందుకు మహాయుతిలోని భాజపా అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపోవడంపై శిందే కలత చెందిన మాట వాస్తవమేనని ఆర్‌వలే అన్నారు. అయినప్పటికీ, భాజపా తన నిర్ణయాన్ని మార్చుకునే పరిస్థితులు కనిపించట్లేదన్నారు. శిందే ఎదుట ప్రస్తుతం మూడు దారులున్నాయని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పదవిని తీసుకోవడం లేదంటే.. మహాయుతి కూటమి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం..అది కూడా నచ్చకపోతే.. కేంద్ర ప్రభుత్వంలో స్థానం కోరుకోవడమేనని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గానూ మహాయుతి కూటమి 230 చోట్ల విజయం సాధించిన సంగతి తెలిసిందే. భాజపా 132 స్థానాలను దక్కించుకోగా, శివసేన 57, ఎన్సీపీ 41 చోట్ల విజయం సాధించింది.

## నువ్వు లక్ష కేసులు పెట్టించినా సరే.. ప్రజా కోర్టులో నీకు శిక్ష పడేంత వరకు ఆగను..



మొదటిపేజీ తరువాయి

నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు.

రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## భారత్‌ను ప్రయోగశాలతో పోల్చుతూ బిల్‌గేట్స్ వ్యాఖ్యలు.. నెటిజన్ల మండిపాటు

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ భారత్‌ను ప్రయోగశాలతో పోల్చడంపై భారత నెటిజన్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు.



భారత్‌తో తనకున్న అనుబంధం గురించి ప్రతీ సందర్భంలోనూ చెబుతుంటారు మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ . భారత్ గొప్పతనాన్ని తరచూ కొనియాడుతుంటారు. కాగా ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన భారత్‌నుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై ఇక్కడి నెటిజన్లు మండిపడుతున్నారు. అసలేమైందంటే..

ఇటీవల జరిగిన రీడ్ హాఫ్‌మన్‌తో పాడ్‌కాస్ట్‌లో బిల్‌గేట్స్ పాల్గొని ప్రసంగించిన వీడియో క్లిప్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. అందులో ఆయన 'కొత్త విషయాలను పరిశీలించడానికి భారత్ ఓ ప్రయోగశాల' అంటూ పేర్కొన్నారు. ఎన్ని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ ఆరోగ్యం, పోషకాహారం, విద్యారంగంలో గత 20 ఏళ్లలో భారత్ ఎంతో పురోగతి సాధించిందని వ్యాఖ్యానించారు. యూఎస్ వెలుపల తమకున్న అతిపెద్ద కార్యాలయాలను భారత్ భాగస్వామ్యంతోనే నడిపిస్తున్నామని తెలిపారు. భారత్‌ను ఆయన ప్రయోగశాలతో పోల్చడంపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఓ నెటిజన్ పోస్టు పెట్టారు. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనలు పాటించకుండానే బిల్‌గేట్స్ ఇక్కడ కార్యాలయం నడుపుతున్నారని ఆరోపించారు.

మరో నెటిజన్ స్పందిస్తూ... "బిల్‌గేట్స్ మనకు సేవ చేస్తున్నట్లు నటిస్తూ భారత ప్రభుత్వాన్ని, ప్రజలను ఏమార్చుతున్నారు. భారత ప్రజలను ఆయన లేబొరేటరీల్లో ఉండే శాంపుల్స్‌లాగా భావిస్తారు. వాటివల్ల లాభం ఉందని గుర్తించారు కనుకే వారికి అమెరికాలో ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఈవిషయాన్ని దేశం ఎప్పటికి గుర్తిస్తుందో" అంటూ విమర్శించారు. మరికొందరు స్పందిస్తూ బిల్‌గేట్స్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గేట్స్ ఫౌండేషన్‌కు సంబంధిత పనుల నేపథ్యంలో బిల్‌గేట్స్ ఇటీవల భారత్‌కు వచ్చారు. ఇందులోభాగంగా ఆయన గేట్స్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ దిల్లీ(ఐఐటీ), హైదరాబాద్‌లోని మైక్రోసాఫ్ట్ ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్‌లను సందర్శించారు. ప్రధాని నరేంద్రమోదీతో సమావేశమయ్యారు.

## ఉపాధి హామీ పథకం కింద ఏటా 60 లక్షల ఉద్యోగ కార్డులు..

గ్రామీణాభివృద్ధి బడ్జెట్‌లో 'ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్‌కి 57 శాతం కేటాయించినట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.



దిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏటా 60లక్షల కొత్త ఉద్యోగ కార్డులు జారీ చేస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద గత నాలుగేళ్లలో 10.43 కోట్ల మంది కార్మికుల పేర్లను తొలగించారని లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుడు కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. దీనికి పెమ్మసాని స్పందిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

'ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద గ్రామాల అభివృద్ధికి బడ్జెట్‌లో 57 శాతం కేటాయించాం. కార్డుల తొలగింపులు ఆధార్ సీడింగ్ అవసరానికి అనుసంధానంగా ఉన్నాయి. పారదర్శకతను పెంచేందుకే ఈ ఆధార్ సీడింగ్ ఉంది. కార్డుల తొలగింపు రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రతి ఏటా 60లక్షల కొత్త జాబు కార్డులను జారీ అవుతున్నాయి. వివిధ కారణాల వల్ల సగటున 30లక్షల కార్డులను తొలగించారు. దేశంలో దాదాపు 13- 14 కోట్ల జాబ్ కార్డులు ఉండగా.. అందులో 9.2 కోట్ల కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయి' అని పెమ్మసాని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో రూ.150 కోట్లతో సుందరీకరణ పనులు.. సీఎం శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో రైజింగ్ వేడుకలు నిర్వహించారు. ఐమ్యాక్స్ సమీపంలోని



హెచ్‌ఎండీఏ మైదానంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పనులనకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని సీఎం ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధి, 7 ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను అందించారు.

## సుప్రీం కోర్టు, న్యాయమూర్తులకు ధన్యవాదాలు: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

"చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నాను.

సీఎంగా ఫడణవీస్.. ఏక్‌నాథ్ శిందేకు డిప్యూటీ..!

దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది" అని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## అలా చేస్తే ఆదివారం కూడా సభ నిర్వహించాల్సి ఉంటుంది: స్పీకర్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: శీతాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంటులో ప్రతిష్టంభనలు నెలకొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభ్యులకు విజ్ఞప్తిచేశారు. వివిధ అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో పలు ఉభయసభలు స్తంభించిపోతున్నాయని..నేడు కూడా అదే విధంగా ప్రవర్తిస్తే వారాంతాల్లో కూడా సభ నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. సభా కార్యక్రమాలను వాయిదా వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

అదానీ వ్యవహారం , యూపీలోని సంభల్ అల్లర్లు తదితర అంశాలపై చర్చకు విపక్షాలు పట్టుపడుతుండటంతో గత వారమంతా సభా కార్యకలాపాలు స్తంభించాయి. చివరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా జోక్యంతో ఇదికాస్తా కొలిక్కివచ్చినట్లే కన్పించింది. దీంతో మంగళవారం(నేడు) ఉభయ సభలు సజావుగానే ప్రారంభమయ్యాయి. లోక్‌సభ లో ప్రశ్నోత్తరాలు కొనసాగుతుండగా కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు మళ్లీ ఆందోళనకు దిగాయి. అదానీ అంశంపై తక్షణమే చర్చ జరపాలని పట్టుబట్టాయి. దీనికి స్పీకర్ అంగీకరించకపోవడంతో నిరసన వ్యక్తంచేస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. కాగా ప్రస్తుతం ఉభయ సభలు కొనసాగుతున్నాయి.

# కోరుట్లలో దివ్యాంగుల దినోత్సవం

– ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం

**తేదీ: 3 డిసెంబర్ 24 రోజున కోరుట్లలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరిగింది.**

ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ శ్రీ బట్టు తిరుపతి గారు సాయిరాం కాలనీ మున్సిపల్ చిల్డ్రన్ పార్కులో దివ్యాంగులకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులతో కేక్ కటింగ్ చేసి, దివ్యాంగులను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. కమిషనర్ గారు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలని ఎప్పుడు కూడా మనోవేదనకు గురి కావద్దని ప్రభుత్వం అన్ని రకాలుగా దివ్యాంగులను ఆదుకుంతుందని తెలుపుతూ ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, దివ్యాంగుల సంఘ సభ్యులు శ్రీనివాసరావు మరియు ఇతరులు



పాల్గొన్నారు. ఈరోజు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు సాయిరాం కాలనీ మున్సిపల్ చిల్డ్రన్ పార్కులో దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాలు ఏర్పాటు చేసి దివ్యాంగులతో కేక్ కటింగ్ చేసి దివ్యాంగులను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అన్ని రంగాల్లో ముందుండాలని ఎప్పుడు కూడా మనోవేదనకు గురి కావద్దని ప్రభుత్వం అన్ని రకాల దివ్యాంగులను ఆదుకుంటదని తెలుపుతూ ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల గురించి వివరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ దివ్యాంగుల సంఘ సభ్యులు శ్రీనివాసరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# పసి బాలల మురిపాలు .. మురికి కాలువ పాలు..





కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్

నిన్న 3 డిసెంబర్ రోజున మేడ్చల్ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జరిగింది. ఒక కోటి నలుబది మూడు లక్షల రూపాయల నిధులతో ప్రైమరి హెల్త్ సెంటర్ మరియు ఒక కోటి రూపాయల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మర్రి దీపిక నరసింహారెడ్డి శంకుస్థాపన చేశారు. చేసిన పనులు చెప్పుకోవడం షరా మామూలే..కాని వినడానికి చూడడానికి మనుషులే రాకపోతే ఎలా?.. మేడ్చల్ మున్సిపల్ పాలకులకు ఇదే సవాల్ ఎదురయ్యింది. కార్యక్రమం భారీగా జరిపించాలని మున్సిపల్ పాలక వర్గం మురిసిపోయింది. తీరా కార్యక్రమం ప్రారంభమయ్యే సమయానికి మనుషులే కరువయ్యారు. నేటి బాలలు రేపటి పౌరులే కదా..అన్న సామెత గుర్తుచేసుకున్న మున్సిపాలకులు స్కూల్ పిల్లలతో పని కానిచ్చేసారని మేడ్చల్ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఆకిటి నవీన్ రెడ్డి మరియు మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొడిమాల రఘుపతి రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు. ప్రజాపనుల కొరకు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ పాటలు పెట్టడం తప్పు అని కరపత్రం తో అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన డీజే పాటలు పెట్టి అట్టహాసంగా హల్చల్ చేయాలకుంటే జనాలు లేరని భావించిన మున్సిపాలకులు స్కూల్ పిల్లలను తరలించడం అమానుషమని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమానికి పార్టీ పాటలు పెట్టడం ఒక తప్పు, ఆ కార్యక్రమానికి స్కూల్ పిల్లలను తరలించడం ఇంకో తప్పు, అంతేకాక డిజె పాటలకు పసి పిల్లలతో డాన్సులు చేయించడం నేరం కూడా అని నవీన్ రెడ్డి, రఘుపతి రెడ్డి అన్నారు. పౌరులు రాలేదని, పసి పిల్లలను తరలిస్తారా? అంటూ, మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు ఇతర అనధికారుల చర్యల పట్ల జిల్లా కలెక్టర్, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు ఆకిటి నవీన్ రెడ్డి, రఘుపతి రెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# మెటుపల్లిలో ఎమ్మెల్యే ప్రారంభోత్సవం



ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం

మెటుపల్లిలో నూతన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఎంఈపిఎంఏ) భవనాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ గారు. మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గత బీఆర్ఏస్ ప్రభుత్వంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఎంఈపిఎంఏ భవనాన్ని ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించాలని కోరారు. గత బీఆర్ఏస్ ప్రభుత్వ సి పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అందించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి నేటితో సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంలో, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులనే ప్రారంభిస్తున్నానని అన్నారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా కొత్తగా నిధులు విడుదల చెయ్యలేదని అన్నారు. కోరుట్ల నియోజక వర్గ అభివృద్ధికి సహకరించట్లేదని అన్నారు. బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీల సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నానని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల కొరకు రానున్న అసెంబ్లీ సమావేశాలలో పోరాడి సాధిస్తానని అన్నారు. మరియు కాంగ్రెస్ పార్టీ గత ఎలక్షన్లలో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని అసెంబ్లీలో గట్టిగా కొట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రా సుజాత సత్యనారాయణ గారు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో బిజెపి శక్తి కేంద్ర సమావేశం

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం**

నిన్న 3 డిసెంబర్ రోజున కోరుట్లలో బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ గారు ఆధ్వర్యంలో బిజెపి శక్తి కేంద్ర ఇన్చార్జి లతో సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి టౌన్ ఇన్చార్జి శ్రీ రాచకొండ యాదగిరి హాజరయ్యారు.
బిజెపి పార్టీ సూచనలు ఆదేశాలకు అనుగుణంగా అన్ని కమిటీలు పూర్తి చేయాలని, అన్ని కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.
సమావేశంలో మార్గదర్శనం చేసిన బిజెపి రాష్ట్ర పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ రుద్ర శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పార్టీ అంచనాలకు మించి క్షేత్ర స్థాయిలో అందరం కలిసి పనిచేయాలని అన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం చేపట్టిన పథకాలు పనులు అందరికీ అర్థం అయ్యేలా వివరించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు శ్రీ చిరుమల్ల ధనుంజయ్ గారు మాట్లాడుతూ అన్ని బూత్ కమిటీల అధ్యక్షులు సభ్యులు తమ తమ బూత్ ఓటర్లందరినీ కలిసి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నీ సవివరంగా తెలియ జేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రస్తుత మాజీ బిజెపి ప్రజా ప్రతినిధులు ముఖ్యులు పాల్గొన్నారు.



# ఎర్ధండి గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో కూన గోవర్ధన్ కు సన్మానం..



– సన్మాన సభలో సుజిత్ రావు.

**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, డిసెంబర్ 3.**

జగిత్యాల జిల్లా మెట్పల్లి డివిజన్లోని ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామ వీడీసీ ఆధ్వర్యంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, నూతనంగా పదవి చేపట్టిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మంగళవారంఘనంగా సన్మాంచిన ఎర్ధండి గ్రామ వీడీసీ సభ్యులు. ఈ సందర్భంగా కూన గోవర్ధన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో మీకు ఏ సమస్య ఉన్నా నన్ను నేరుగా వచ్చి కలవవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, వీడీసీ సభ్యులు గుర్రాల నరసయ్య,దేశెట్టి నడపన్న, రామస్వామి,సాన గంగారెడ్డి, గజంగి గంగాధర్,పెద్దిరెడ్డి సాయిరెడ్డి,మెట్పల్లి రాజన్న, కొండయ్య, నారాయణ, గంగారం గొల్ల గంగారెడ్డి,కొడిమ్యాల దీపక్ రాజ్,నల్లపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్ అందజేసి న కోరుట్ల ఎమ్మెల్యే.



**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, డిసెంబర్ 3.**

మెట్ పల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి మండలం రాజేశ్వర్ రావుపేట గ్రామనికి చెందిన బాధితురాలికిబి. సాయిదేవి కి మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఒక లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్ఓసి చెక్కు ద్వారా హాస్పిటల్లో వైద్యం చేయించుకోవడానికి ఎంతగానోఉపయోగపడుతుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు .

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే. సంజయ్ కుమార్ .

**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, డిసెంబర్ 3.**



మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం పక్కన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నీ ప్రారంబించిన కోరుట్ల ఎంఎల్ఏ కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ , మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సూచీకరమైన, రుచికరమైన టిఫిన్ లు అందించాలనే ఉద్దేశంతో రాజ రాజేశ్వర పొదుపు సంఘానికి ప్రభుత్వం రుణం ఇప్పించి టిఫిన్ సెంటర్ ఏర్పటు చేయటం జరిగిందని తెలిపారు. అలాగే తొమ్మిది మహిళ పొదుపు సంఘాలకు ఒక కోటి 5 లక్షల రూపాయల జంబో చెక్కు ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ , కౌన్సిలర్లు, మున్సిపల్ డి ఈ నాగేశ్వర్, మెప్మా టిఎంసి సోమిడి శివ , మెప్మా అధ్యక్షులు, మెప్మా ఆర్పీలు పాల్గొనడం జరిగింది

# స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కాసోజి శ్రీకాంత్ వర్ధంతి.



**కరపత్రం ప్రతినిధి, మెట్ పల్లి, డిసెంబర్ 3.**

మెట్టుపల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మొదటి దశ పోరాటంలో తొలి అమరుడై ప్రాణాలు కోల్పోయిన అమరుడు కాసోజి శ్రీకాంత్ వర్ధంతి మంగళవారం సంఘ భవనంలో ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ మొదటి దశ పోరాటంలో మా కులానికి చెందిన శ్రీకాంత్ అవడంతో ఆ కులానికి ఎంతో పేరు తెచ్చాడని వర్ధంతిని జరుగుతున్నామని మెట్ పల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి అన్నారు. సభ్యుడుఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి ,ఇల్లెందుల శ్రీధర్, నాంపల్లి మారుతి ,కోటగిరి సంతోష్ ,సుంకం మహేందర్, వంగల మహేందర్ ,శ్రీధర్, కలికోట రాంబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు

# మారింది పాలకులే , పాలన కాదు

**-కాంగ్రెస్ గ్యారంటీల గారడి**
**ఆరు అబద్ధాలు 66 మోసాలు**
**- కాంగ్రెస్ వైఫల్యాలపై బీ జేపీ చార్జ్ షీట్**
**-బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్-**

**గజ్వేల్ డిసెంబర్ 03 కరపత్రం**



గత పది ఏండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి చేసిన అవినీతిపై నిత్యం పోరాటం చేస్తూ కెసిఆర్ ను గద్దె దించే వరకు భాజపా పోరాటం చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ ప్రభుత్వ ఏడాది వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు భాజప సిద్దిపేట జిల్లా శాఖ సిద్ధమైంది అబద్ధాలతో ఈ సంవత్సర కాలం పాటు హస్తం పార్టీ ప్రజలను ఎలా మోసం చేసిందో ప్రజల్లో చైతన్యం కలిగించాలని సిద్దిపేట భాజపా నిర్ణయించింది అందులో భాగంగా భాజపా సిద్దిపేట జిల్లా శాఖ ప్రభుత్వ వైఫల్యాల పేరిట చార్జిషీట్ విడుదల చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది పాతోడు పోయి కొత్తోడు వచ్చాడు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలం గడుస్తున్నా వాటిని అమలు చేయలేక పోయిందన్నారు బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు రాజకీయ విమర్శలతో కొట్టినట్టు తిట్టినట్లు డ్రామాలాడుతున్నాయి ఇప్పటివరకు బిఆర్ఎస్ నాయకులు చేసిన అక్రమాలపై చర్యలు లేవు నిజానికి రైతులు అంతో ఇంతో సంతోషంగా ఉన్నారంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ సహాయం, 23 వేల కోట్లతో అందిస్తున్న మద్దతు ధర, 90% సబ్సిడీతో అందిస్తున్న యూరియా, ఉపాధి హామీ పథకం పల్లెల్లో పరిపాలన కరువై పడకేసిన అభివఅద్ధి ప్రత్యేక అధికారులను నియమించారు కానీ నిధులు మాత్రం కేటాయించలేదు. కొన్నిచోట్ల కార్యదర్శులు సొంత డబ్బులు పెట్టుకొని పనులు చేయిస్తున్నారు. మరికొన్ని చోట్ల మాజీ సర్పంచులు సొంత డబ్బులు ఇచ్చి పనులు చేయించారు.సొంతింటి కల నిజం కావాలని సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న ప్రజలు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాలం గడుపుతున్నారు తప్ప ఇప్పటివరకు ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ంబంధించి కొబ్బరికాయ కొట్టలేకపోయారు. 5 లక్షలు ఇస్తాను అన్నారు అది కూడా జాడలేదు. అబద్ధాలు మోసాలతో సంవత్సర కాలం పూర్తి చేసిన కాంగ్రెస్ ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల హామీని వెంటనే అమలు చేయాలి.సిద్దిపేట జిల్లాలో కొండపోచమ్మ రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టుల పరిధిలో పంట పొలాలకు కాలువలు లేక రైతులకు నీరు ఇవ్వడం లేదు రైతు రుణమాఫీ, రైతు బంధు డబ్బులు. రాక ఇబ్బందులకు గురవుతున్న రైతులు విత్తనాల ధరలు పెంచేసిన విత్తనాల కంపెనీలు ఇబ్బందుల్లో రైతులు పట్టించుకోని ప్రభుత్వం మేము అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ధరణి తో రైతులు ఇబ్బందులు పడుతున్న దానిని రద్దు చేయడం లేదు స్కాలర్షిప్ లు ఫీజు రియంబర్స్మెంట్ రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు హాస్టల్లలో మరియు మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం పంపిణీ చేయడం లేదు. నాణ్యతలేది భోజనాలను ఏర్పాటు చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. శుభ్రమైన భోజనం అందించకపోవడం వల్ల ఈ సంవత్సరంలో ఫుడ్ పాయిజన్ తో 48మంది విద్యార్థులు మఅత్యువాత పడ్డారు అయినా ఈ ప్రభుత్వంలో చలనం లేదు ఇప్పటికీ వాష్ రూమ్ టాయిలెట్స్ లేని ప్రభుత్వ విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి దీనివల్ల డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి సంవత్సర కాలం గడిచిన దీని గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ప్రభుత్వ హాస్టల్లలోకాస్మోటిక్ చార్జీలు సమయానికి రావడంలేదు.సిద్దిపేట జిల్లాలోని యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలం. భూనిర్వాసితుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు సిద్దిపేట జిల్లాలో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టులో భూములు ఇల్లు కోల్పోయిన నిర్వాసితులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పి ఆర్ సి.5 డీఏ లకు ఇప్పటివరకు దిక్కులేదు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల మెడికల్ బిల్లులకు మోక్షం లేదు 60 సంవత్సరాలు దాటిన వారు వేలల్లో ఉన్నప్పటికీ ఇప్పటికీ వారికి పెన్షన్ ఇవ్వడం లేదు కొత్తగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదు జిల్లాలో పేరుకే పెద్ద ఆసుపత్రులు సరిపడా వైద్య సిబ్బంది మందులు లేక ఇబ్బందులు. ఆసుపత్రిలో వైద్యులు లేరు మందులు లేవు. నీళ్ల మాత్రలిచ్చి ఇంటికి పంపిస్తున్నారు. ఇటీవల గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ఆపరేషన్ సందర్భంగా వైద్యులు నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ప్రాణాలు కోల్పోయిన తర్వాత విచారణ జరపిస్తామని చెప్తున్నారు వైద్యాధికారులు ముందే జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణాలు ఉంటాయని భావించకపోవడం సిగ్గుచేటు. ఆర్టీసీలో కొత్త బస్సుల సంఖ్యను పెంచకపోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.జీవో నెం:59 ఆసరాగా చేసుకొని గత ప్రభుత్వంలో చాలామంది నాయకులు అక్రమాలకు పాల్పడ్డారు దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సంవత్సర కాలంగా తామిచ్చిన 6 గ్యారెంటీలు 66 మోసాలు కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేపించే విధంగా ప్రజా ఉ ద్యమాన్ని నిర్మిస్తున్న బిజెపికి మద్దతు ఇవ్వాలని మనవి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ,ఎరుపుల వెంకటరమణ ఎల్లురామిరెడ్డి సింగం సత్తన్న కుడిక్యాల రాములు బండారు మహేష్ ఎలకంటి సురేష్ వివిధ మండలాల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ పంజాల అశోక్ గౌడు ,బిజెపి మండల ఉపాధ్యక్షులు బార్ అరవింద్,రామ్ రెడ్డి నీల సత్యం ఐలయ్య యాదవ్ సంపత్ రెడ్డి చారి నత్తి శివకుమార్ నాయని సందీప్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం పర్యటనకు ప్రతిష్ఠ బందోబస్తు

**-రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, డిసెంబర్03 కరపత్రం**





పెద్దపల్లి జిల్లాకేంద్రంలో జరుగబోయే ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలు ఉన్నందున పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకటపద్మ ఫంక్షన్ హాల్లో బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది.మొత్తం 2000 మంది పోలీసు అధికారులు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఎస్పి లు-07, అదనపు ఎస్పీ లు-03, డీఎస్పీ/ఏసీపీ లు - 15, సిఐ లు-.48,ఎస్ ఐ లు ు 124, మహిళా ఎస్ఐ లు ు15, ఏ ఎస్ ఐ/హెచ్ సీ లు - 316., పిసి లు - 846, హెచ్ జి లు -384 మంది, క్యూ ఆర్ టి మెంబెర్స్ -70, స్పెషల్ పార్టీ లు -10 పోలీసు అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. పెద్దపల్లి కలెక్టరేట్ లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిల పలకాల ప్రారంభోత్సవాల, రుఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డీఎస్పీ/ఏసిపి లు ఇంచార్జీలుగా బారి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోప్ పార్టీలు, రోడ్ ఓపెనింగ్ పార్టీ లు, పెట్రోలింగ్ పార్టీలు, ట్రాఫిక్ డైవర్షన్, పికేటింగ్, బిడి టీమ్స్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని, ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టర్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్, కొమరం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సీ. రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఎసిపిలు, సీఐ లు, ఎస్ఐ లు, బందోబస్త్ కు హాజరైన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తన షాప్ లపై ఆకస్మిక తనిఖీలు



**-జిల్లా వ్యవసాయ అధికారి, రాధిక -**

**మర్కుక్ డిసెంబర్ 03 కరపత్రం**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని గణేశపల్లి , వర్ధరాజ్పూర్ గ్రామంలోని విత్తన షాప్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పరిక్షలు నిర్వహించారు.విత్తన డీలర్లులందరూ స్టాక్, ధరల పట్టిక బోర్డులను రైతులకు కనపడేవిధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యాపారులు విత్తనాల బిల్లులు, ఇన్వాయిస్లను తనిఖీ సమయంలో అధికారులకు చూపాలన్నారు. విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు బిల్లులను తీసుకుని పంట కాలం పూర్తయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచు కోవాలన్నారు నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. సిద్దిపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

**- రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్ డిసెంబర్ 3 కరపత్రం**



ఈ నేల 7,8 తేదీల్లో శంషాబాద్ లో జరుగు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు.మంగళవారం రోజున స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని నిర్మాణ పరంగా బలోపేతం చేసేందుకు ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం, సమగ్ర వ్యవసాయ కార్మిక చట్టం అమలు కోసం భవిష్యత్తులో పోరాటాలకు రూపకల్పన చేసేందుకు క్షేత్ర స్థాయిలో సంఘ సభ్యత్వం పెంపొందించు కోవడానికి గ్రామ, మండలాల వారిగా కమిటీలు వేసుకొనేందుకు వ్యవసాయ కూలీలకు భీమా సౌకర్యం తోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇచ్చే విదంగా పోరాటాలు రూపొందిస్తామని అన్నారు.రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల మొదటి రోజున బికెయంయు రాష్ట్ర కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ బాలమల్లేష్ సంతాప సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి నిర్మల్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబాశివ రావు హాజరువుతున్నారని అన్నారు మొదటి రోజు జరిగే బాల్లమల్లేష్ సంతాప సభకు వందలాదిగా కార్యకర్తలు తరలివచ్చి సంతాప సభను జయప్రదం చేయాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా ఆఫీస్ బేరర్స్ దరిపల్లి అంకుస్, విలాసాగరం అంజయ్య, ఎగుర్ల మల్లేశం, గట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన భోజనం అందించడం మనందరి బాధ్యత





**- సైదాపూర్ తహశీల్దార్ దూలం మంజుల**

**సైదాపూర్ డిసెంబర్ 3 కరపత్రం**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని సైదాపూర్ మండల తహశీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మార్వో కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం ఎంఈఓ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని, వంట చేసే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తాజా కూరగాయలు వినియోగించాలని సూచించారు. త్వరలో మధ్యాహ్నం భోజన కార్మికులకు వంట సామాగ్రి మంజూరు కానుందని వారి సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ రవీంద్రా చారి. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఎంఐఎస్ వరలక్ష్మి సిఆర్పి రమేష్ తదితరులతో పాటు మండలములోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# సైదాపూర్ మండలం లో పశు వైద్య శిబిరం ప్రారంభం....

సైదాపూర్:- డిసెంబర్ 3 కరపత్రం

సైదాపూర్ మండలం రాయికల్, వెంకటేశ్వరపల్లే లో జాతీయ సేవా పథకంలో భాగంగా పశువైద్య శిబిరాన్ని మంగళం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల రైతులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగించు కొని పశువులకు వచ్చే వ్యాధులను నివారించాలని వారు చెప్పారు. ఇందులో భాగంగానే 106 పాడి పశు వులకు గర్భ పరీక్షలు, రక్తసంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పశు గణనాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

